క్లుప్తంగా

ఉపాధిహామీ పనులపై నేడు ప్రజావేదిక

నడిగూడెం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామీ పథకంపై సామాజిక తనిఖీలో భాగంగా ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ 1నుంచి ఈ ఏడాది మార్చి 31వరకు మండల వ్యాప్తంగా చేసిన ఉపాధి పనులపై ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలానికి చెందిన ప్రత్యేక అధికారులు, గ్రామాలకు చెందిన ప్రతినిధులు, ఉపాధి కూలీలు హాజరు కావాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక


అర్వపల్లి ప్రవీణ్, అధ్యక్షుడు


కందిబండ సంతోష్, కార్యదర్శి

మునగాల : మండల కేంద్రంలోని వాసవీ క్లబ్ సభ్యుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో వాసవీ క్లబ్ గ్రేటర్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా అర్వపల్లి ప్రవీణ్, కార్యదర్శిగా కందిబండ సంతోష్, కోశాధికారిగా బ్రహ్మదేవర అఖిల్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ వంగవేటి వెంకటగురుమూర్తి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పెనుగొండ వెంకటదుర్గాప్రసాద్, మండల ఆర్యవైశ్య పెద్దలు వాసా శ్రీనివాసరావు, చక్కా కిశోర్, చిల్లంచర్ల యశ్వంత్, వివిధ హోదాలలో ఉన్న అధికారులు, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ.. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు.

వంగవీటి మోహనరంగాకు ఘన నివాళులు


వంగవీటి రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాపు సంఘం నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని దొండపాడులో కాపు సంఘం నాయకుడు దివంగత వంగవీటి మోహన రంగా వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షుడు కాసర్ల ఏడుకొండలు, మాజీ సర్పంచ్ దేశాల పద్మా రామయ్య, మాజీ ఎంపీటీసీ తోట సంధ్యశేషు, మాజీ వార్డు సభ్యులు యర్రబ్రాటి సుజాత శ్రీనివాసరావు, దాసరి నాగ శేఖర్, పిన్ని శ్రీను, దాసరి కరుణాకర్, వెంకటేశ్వర్లు, ఆర్.సురేష్, రాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

నడిగూడెం : ఎత్తిపోతల పథకంలో పనిచేసిన సిబ్బందికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బీఆర్‌ఎస్ సమన్వయకర్త అనంతుల ఆంజనేయులు కోరారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎత్తిపోతల పథకాలలో గతంలో పనిచేసిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు భోనగిరి ఉపేందర్, దాసరి శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, షేక్.మౌలానా, ఎస్‌కె.గౌస్, బడే సాహెబ్, బడుగుల వెంకటేష్, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, కలకొండ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇవ్వాలి

హుజూర్‌నగర్ రూరల్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు రూ.12వేలు పథకాన్ని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషనబోయిన హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని అమరవరంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి పథకాన్ని అమలు చేయాలని కోరారు. సమావేశంలో కూలీలు లింగమ్మ, రాంబాయి, మంగమ్మ, అరుణ, రమణ, పద్మ, నాగమ్మ, నాగమణి, రాధ, లక్ష్మి, బాలసైదులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు ఎంఏ అబ్దుల్ మజీద్ ఇటీవల గుండెనొప్పితో అస్వస్థతకు గురయ్యాడు. గురువారం ఆ పార్టీ నాయకులు మజీద్‌ను అతడి నివాసంలో పరామర్శించారు. వారిలో టీపీసీసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎండీ అజీజ్‌పాషా, మాజీ సర్పంచ్ గౌట్టే రామయ్య, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, సమ్మెట సుబ్బరాజు, జక్కుల మల్లయ్య తదితరులు ఉన్నారు.

అలంకారప్రాయంగా ట్రాఫిక్ సిగ్నల్స్

- మూడేళ్లుగా మరమ్మతులు చేపట్టని మున్సిపల్ అధికారులు
- కూడళ్లలో ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు
- చోటుచేసుకుంటున్న ప్రమాదాలు
- సిగ్నల్స్‌ను పునరుద్ధరించి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని కోరుతున్న ప్రజలు


పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్


సిగ్నల్స్ పనిచేయకపోవడంతో ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు

కోదాడరూరల్ : ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సిగ్నల్ లైట్లు కీలకం. వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్లకుండా, వారు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వాటిని ఏర్పాటు చేస్తారు. అయితే కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు పలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ మూడేళ్లుగా పనిచేయకపోవడంతో అవి అలంకారప్రాయంగా మిగిలాయి. దీంతో వాహనదారులు ఇష్టానుసారంగా ప్రయాణాలు సాగిస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాటి నిర్వహణను మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో నిత్యం మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో అవి నిరుపయోగంగా మారాయి. పట్టణంలో ఎక్కువగా రద్దీగా ఉండే ప్రధాన కూడళ్లు అయిన రంగా థియేటర్ సెంటర్, ఖమ్మం క్రాస్‌రోడ్‌లో ఈ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశారు. అవి ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటి వరకు సక్రమంగా పనిచేసిన దాఖలాలు లేవు. దీంతో అక్కడ ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. ఖమ్మం క్రాస్‌రోడ్‌లో నుంచి అంతరాష్ట్ర వాహనాలతో పాటు పలు జిల్లాల భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి అక్కడ సిగ్నల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ప్రయాణం..

పట్టణంలోని కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో వాహనాదారులు ఇష్టానుసారంగా ప్రయాణించడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన సిగ్నల్స్ పనిచేయకపోవడంతో భారీ వాహనాలు చిన్నవాహనాలను గమనించకుండానే అతి వేగంగా వస్తున్నాయి. దీంతో కారు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రంగా థియేటర్ సెంటర్ క్రాసింగ్, ఖమ్మం క్రాస్‌రోడ్‌ల నుంచి నియోజకవర్గంలోని పలు గ్రామాల చెందిన ప్రజలు పనుల నిమిత్తం రోజు పట్టణానికి వచ్చిపోతుంటారు. ఇక పాఠశాలు, కళాశాలల బస్సులు ఈ సెంటర్‌ల నుంచే వెళ్తుంటాయి. ఈ ప్రాంతాలలో ఉదయం 7గంటల నుంచి 10వరకు, సాయంత్రం 4గంటల నుంచి 7గంటలకు విపరీతమైన ట్రాఫిక్ ఉంటుంది. ఈ సమయాలలోనే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈ సమయంలో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తుండడంతో కూడళ్ల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పాదచారులు రోడ్డు దాటాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక సిగ్నల్స్ లేని చోట సిబ్బందిని ఏర్పాటు చేసి వాహనాలను అదుపు చేయాల్సినా ట్రాఫిక్ పోలీసులు ఎక్కడా కనిపించని పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది చొరవ చూపి సిగ్నల్ లైట్లకు మరమ్మతుల చేయించి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పలువురు వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

మున్సిపల్ అధికారులతో చర్చించి పునరుద్ధరిస్తాం



పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్‌కు త్వరగా మరమ్మతులు చేయించేందుకు చర్యలు చేపడుతున్నాం. సిగ్నల్స్ నిర్వాహణ మున్సిపల్ అధికారులు చేయాల్సి ఉంది వారికి లెటర్ కూడా పెట్టాము. ట్రాఫిక్ సిగ్నల్స్‌కు సంబంధించిన కేబుల్‌లో సమస్య కారణంగా అవి పనిచేయడం లేదు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం.

– రాము, పట్టణ సీఐ, కోదాడ

సీపీఐలో పలువురి చేరిక


పార్టీలో చేరుతున్న సింగిల్ విండో డైరెక్టర్ సైదులు, నాయకులు

చిలుకూరు : మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీపీఐలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చిలుకూరు ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ కస్తూరి సైదులు, ఉడుం నరసింహారావు, దుగ్గిబోయిన అంజయ్య ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో గ్రామాల్లో సీపీఐ పార్టీ సత్తాచూపాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు, మండల కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కొండా కోటయ్య, దొడ్డా వెంకటయ్య, చేపూరి కొండలు, సాహెబ్ అలీ, చిలువేరు అంజనేయులు, ముక్కా లక్ష్మీనారాయణ, సిరారపు శ్రీను, బాలేబోయిన రాంబాబు, రవి, పూల వాసు, వడ్డేపల్లి కోటేష్, మండవ వెంకటి, లక్ష్మయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ పంచాయతీ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో గురువారం కోదాడ సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర బాధ్యుడు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ.. వృద్ధులు చలికి ఇబ్బందులు పడుతుండడంతో దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది తమ సంఘం ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో అసోసియషన్ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, కార్యదర్శి మల్లేపల్లి వెంకటేశ్వరరావు, సభ్యులు జగన్మోహన్‌రావు, బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, పందిరి రఘువరప్రసాద్, విద్యాసాగర్ రావు, హరిబాబు, ఓరగంటి రవి, రామకృష్ణ, చల్లా గుర్వయ్య పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి బియ్యం అందజేత..

ఇందిర అనాథ వృద్ధాశ్రమానికి గురువారం సీనియర్ సంక్షేమ సంఘం కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో దాత కక్కిరేణి హరిబాబు సహకారంతో రెండు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేసినట్లు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య తెలిపారు.

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు


హుజూర్‌నగర్ : అభయాంజనేయ స్వామి ఆలయంలో పాశుర పఠనంలో పాల్గొన్న భక్తులు


హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని పలు దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, పాశుర పఠనం గావించారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పం పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, టీఎస్ రాజు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, రామారావు, సుశీలమ్మ, అరుణ, మాధవి, విజయ, పద్మ, సుజాత, శారద, ఉమా, భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ శ్రీవేణుగోపాల, శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం ధనుర్మాస పూజలు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, ఆరాధన, తిరుప్పావై సేవాకాలం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎరగాని గురువయ్య, ఈఓ ఎంపీ లక్ష్మణ్‌రావు, అర్చకులు హరీష్‌కుమారాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో వైభవంగా లక్ష తులసి పూజ


శ్రీకోదండ రామాలయంలో లక్ష తులసి పూజ నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు

నేరేడుచర్ల : మున్సిపల్ కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం అంగరంగ వైభవంగా లక్ష తులసి పూజను ఆలయ ప్రధాన అర్చకుడు మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో 8మంది రుత్వీకులతో కనుల విందుగా శ్రీరామ సహస్రనామావళి పఠించారు. ధనుర్మాసోత్సవాల సందర్భంగా ఆలయ అవరణలో ఏర్పాటు చేసిన శ్రీగోదారంగ నాయకుల విగ్రహాల వద్ద తులసిదళాలతో అర్చన చేశారు. మహిళా భక్తులు సహస్రనామావళిలో భాగస్వాములై వేదమంత్రోత్సవాల మధ్య వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున వెంకటరమణశాస్త్రీ అష్టోత్తర పుష్పాలంకరణ పూజలను చేసి తురుప్పవైపారాయణం చేశారు. దీంతో భక్తులతో ఆలయం కిటకిటలాడింది. కార్యక్రమంలో పులిజాల వెంకటరమణారావు, రమేష్, సుధాకర్, సత్యనారాయణ, సుబ్బారావు, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సైదులు, వెంకటరమణారెడ్డి, లచ్చయ్య, మోహన్‌రావు, సైదాచారి, రవి, దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌రావు భక్తులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి పాలకవర్గం కృషిచేయాలి


మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు

మునగాల : ఎంతో చరిత్ర కలిగిన శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నూతన కమిటీ సభ్యులు కృషిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు అన్నారు. మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామపంచాయతీ శివారులో గల శ్రీస్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవాన్ని గురువారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, టీపీసీసీ కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కందుల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు ఆలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకుతీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఆలయ నూతన కమిటీ ధర్మకర్తలు ఇనుగుర్తి వీరాచారి, కొండా గోపయ్య, వట్టే సైదులు, గోవింద్ రామారావు, కొర్రా తులసి, గుడిపాటి వెంకటరమణ, ఆలయ పూజారి కందాళ శ్రీనివాసాచార్యులు, కాంగ్రెస్ మండల నాయకులు కాలే సామియేలు, కాసర్ల శ్రీనివాస్, దేవనేని రవికుమార్, యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి, దేవాదాయ శాఖ మిర్యాలగూడ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, ఈఓ చిట్టిప్రోలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపైనే పశువుల సంచారం




ఉదయం, రాత్రి సమయంలో రోడ్లపై సంచరిస్తున్న పశువులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రధాన రహదారిపై పశువులు రేయింబవళ్లు సంచరిస్తున్నాయి. వాటిని యజమానులు పట్టించుకోకపోవడంతో నిత్య రోడ్లపైనే తిష్ట వేస్తున్నాయి. రోడ్ల వెంట దొరికిన మేత మేసి రోడ్లపైనే అడ్డంగా పడుకుంటుండంతో వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. పలు చోట్ల ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. పశువులను రోడ్లపైకి వదిలితే గోశాలలకు తరలిస్తామని గతంలో మున్సిపల్ అధికారులు యజమానులకు హెచ్చరికలు జారీ చేసినా పరిస్థితిలో మార్పు కానరావడం లేదని పలువురు స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువులు రోడ్లపై సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన పలువురు కోరుతున్నారు.

రానున్న ఎన్నికల్లో సీపీఐ కీలకపాత్ర పోషిస్తుంది


హుజూర్‌నగర్ : సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ

హుజూర్‌నగర్ : రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో సీపీఐ కీలకపాత్ర పోషిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు కృషి చేస్తున్నామని, రాష్ట్రంలో ప్రజాస్వామ్య శక్తులతో కలిసి పోరాటాలు చేయాలన్నారు. నల్లగొండలో ఈనెల 30న జరిగే బహిరంగ సభకు నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు దేవర మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయనాయుడు, సుందరి పద్మ, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, సత్యవతి, గినిరెడ్డి వెంకటరెడ్డి, జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి నరసయ్య, గుండా రమేష్, మామిడి వెంకయ్య, జక్కుల రమణ, జెట్టి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : దేశంలో త్యాగాల, పోరాటాల చరిత్ర ఎర్రజెండాదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తెల నారాయణరెడ్డి అన్నారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చింతలపాలెంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనం (సీపీఐ కార్యాలయం) వద్ద ఆపార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం సీపీఐ జెండా మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల, గ్రామ కార్యదర్శులు చింతిరాల రవి, దొంగల అంకరాజు, నాయకులు చిత్తలూరి వీరబాబు, జియాలుద్దీన్, గోనె అంకయ్య, అబ్దుల్ భాష, భుక్యా రామారావు, తాళ్లూరి శ్రీనివాసరావు, భీమిశెట్టి సత్యనారాయణ, తాళ్లూరి సత్యం, బాలచంద్రుడు, సైదులు, జి.వెంకటరెడ్డి, కొండ, మంగయ్య, ఖాసీం పాల్గొన్నారు.

కోదాడ : భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు లతీఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల శ్రీనివాసరావు మాట్లాడారు. వంద సంవత్సరాలుగా పార్టీ పేద ప్రజలకు అండగా నిలిచిందని, భవిష్యత్తులో పేదల పక్షాన మరిన్ని ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, కుమార్, భాస్కర్, రెహమాన్, నాగరాజు, మోసిన్, జాని, పార్వతి, అంజమ్మ, స్వాతి, గోప్రనాయక్ ఉన్నారు.

శాంతినగర్‌లో..

అనంతగిరి మండల కేంద్రంలో, శాంతినగర్‌లో గురువారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పార్టీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డేగ వీరయ్య, నాగభద్రం, యరసాని రవి, వీరబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని అమరవరంలో గురువారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ సీపీఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి పేద ప్రజలు, అట్టడుగు వర్గాల సమస్యలపై వివిధ రూపాలలో సీపీఐ పోరాడుతుందన్నారు. డిసెంబర్ 30న నల్లగొండలో నిర్వహించే పార్టీ భారీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సారెడ్డి రాఘవరెడ్డి, దేశగాని శ్రీను, శేఖర్, గుండగాని శ్రీను, శివ, మల్లూర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని సీపీఐ భవన్ ఆవరణంలో గురువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొండా కోటయ్య, చేపూరి కొండలు, దొడ్డా వెంకటయ్య, గ్రామ శాఖ కార్యదర్శులు సాహెబ్‌అలీ, చిలువేరు అంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెంలో సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న నారాయణరెడ్డి

దేశ సంపదను తాకట్టు పెడుతున్న ప్రభుత్వం

నేరేడుచర్ల : దేశ సంపదను ఎన్‌డీఏ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు తాకట్టుపెడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు కొమరాజు వెంకట్, కత్తి వెంకట్‌రెడ్డి, శ్రీరాములు, వినయ్, భరత్, మహేష్, ధనమూర్తి, కల్లూరు సైదాచారి, దుర్గయ్య తదితరులున్నారు.

గరిడేపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంతో పాటు మండల పరిధిలోని ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పంగ సైదులు కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ చరిత్రను ప్రజలకు వివరించడానికి ప్రతి కార్యకర్త ప్రచారం నిర్వహించాలన్నారు.


కోదాడ : పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు


చిలుకూరులో సీపీఐ జెండా ఎగురవేస్తున్న నాయకులు దొడ్డా నారాయణరావు, గన్నా


నేరేడుచర్లలో సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న ధనుంజయనాయుడు

పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి


పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : పేదలకు సంక్షేమ అందించేందుకు కృషి చేస్తామని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో ఆత్మకూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జనవరి నుంచి సూర్యాపేటలో కార్యకర్తలకు పూర్తి సమయం అందుబాటులో ఉంటానని తెలిపారు. అనేక సంవత్సరాల నుంచి ఏపూరులో పార్టీకి సేవ చేస్తున్న వారికి పార్టీలో పదవులు ఇస్తామని చెప్పారు. గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. గతంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఏపూరు గ్రామాన్ని దత్తత తీసుకున్నప్పటికీ ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి రమణారెడ్డి, రామ్మూర్తి యాదవ్, షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులతో చర్చలు జరపాలి

సూర్యాపేటటౌన్ : సమగ్ర శిక్షా ఉద్యోగులతో ముఖ్యమంత్రి చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య డిమాండ్ చేశారు. గురువారం సర్వ శిక్షా ఉద్యోగులు చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు 17 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపకుండా వారి స్థానంలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలనే ఆలోచన సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జి.ఆనంద్ భాస్కర్, జిల్లా కార్యదర్శి తండు ప్రభాకర్, ఎండీ.సాహెబ్ అలీ, ఏ.రామకృష్ణ, ఆర్.సుధాకర్, నాయకపు పరమేష్, యాదగిరి పాల్గొన్నారు.